తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
బుధవారం
17 జూలై 2024
పేజీలు : 08

# నేడే మొహర్రం.. త్యాగానికి ప్రతీక..

## మొహర్రం ముహ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమాం హుస్సేన్ త్యాగానికి చిహ్నం



**కొండమల్లేపల్లి జూలై 17 జనంసాక్షి :**
ముహ్మద్ ప్రవక్త ధర్మం కోసం అన్యాయాలను, ఆక్రమాలను నిరసించారు పాలితులు ప్రజల సంక్షేమం కోసం పాటుపడాలని, జనమంతా సుఖసంతోషాలతో జీవించాలని మానవ జన్మను సార్ధకం చేసుకోవాలని మనిషితో పాటు ప్రతి జీవికి హాని చేయకుండా అబద్ధాలు మోసం కుట్రలు కుతంత్రాలు చేయకుండా తోటి వారిని గౌరవిస్తూ ఇతరుల హక్కులను భంగం కలిగించకుండా మానవులు నీతి నిజాయితీగా జీవించడంతో పాటు ఇతర జీవులపై ప్రేమను కురిపించాలని తల్లిదండ్రులను అన్నదమ్ములను మహిళలను తోటి వారిని గౌరవిస్తూ ప్రజలందరికీ క్షేమం కోరుకుంటూ జీవించాలని ముహమ్మద్ ప్రవక్త గారు ఆకాంక్షించారు మొహర్రం పది రోజుల పాటు జరిపే పండగ సందర్భంగా ఇస్లాంకు సంబంధించిన ప్రవచనాలు, ముహ్మద్ ప్రవక్త బోధనలు వినిపిస్తాయి మొహర్రం నెల పదో రోజున పీర్లను ఊరేగింపు నిర్వహిస్తారు ఈ సమయంలో పెద్దఎత్తున హజ్రత్ ఇమాం హుస్సేన్‌కు

మిగతా 2లో..

# నేడే తొలి ఏకాదశి



**ఆషాఢి ఏకాదశి రోజున శ్రీ హరి యోగ నిద్రలోకి వెళ్లిన తర్వాత, దాదాపు నాలుగు నెలల పాటు ఎటువంటి శుభకార్యాలు జరగవు. భగవంతుడు శ్రీ హరి యోగ నిద్ర నుండి మేల్కొన్నప్పుడే శుభ కార్యాలు చేయడం సాధ్యమవుతాయి.**

**తొలి ఏకాదశి ఎప్పుడు?**
**పూజ, ఉపవాసం, వ్రత నియమాలు ఏమిటంటే?**
హిందూ మతంలో దేవశయని ఏకాదశి తిధికి ప్రత్యేక ప్రాముఖ్యత ఇవ్వబడింది. ఏకాదశి తిథి ప్రతి నెల రెండుసార్లు వస్తుంది. ప్రతి ఏకాదశికి దాని సొంత ప్రాముఖ్యత ఉంది. ఈ రోజున ప్రపంచాన్ని పోషించే శ్రీమహావిష్ణువును పూజిస్తారు. ఏకాదశి వ్రతం చేస్తారు. ఈ నేపధ్యంలో ఆషాడ మాసంలో వచ్చే తొలి ఏకాదశి రోజున శ్రీమహావిష్ణువు క్షీర సాగరంలో యోగ నిద్రకు చేరుకుంటాడు. దీంతో ఈ రోజు నుండి చాతుర్మాసం ప్రారంభమవుతుంది. ఈనాలుగు నెలల్లో ఎలాంటి శుభకార్యాలు చేయరు. దేవశయని ఏకాదశి నుంచి దేవతని ఏకాదశి వరకు శుభకార్యాలు చేయడం పై నిషేధం ఉంది. దేవశయని ఏకాదశిని హరిశయని, పద్మనాభ, యోగనిద్ర ఏకాదశి, తొలి ఏకాదశి అని కూడా అంటారు. ఈ సంవత్సరం తొలి ఏకాదశి జూలై 17వ తేదీన వచ్చింది. అటువంటి పరిస్థితిలో మీరు ఏకాదశి వ్రతాన్ని ఆచరించబోతున్నట్లయితే తొలి ఏకాదశి ఉపవాసాన్ని ఎప్పుడు, ఎలా విరమించాలో తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఈ రోజు వీటి గురించి వివరంగా తెలుసుకుందాం..

**తొలి ఏకాదశి ఉపవాసం 2024 ఎప్పుడంటే?**
హిందూ క్యాలెండర్ ప్రకారం ఆషాఢ శుక్ల పక్ష ఏకాదశి తేదీ 16 జూలై 2024 రాత్రి 8:33 గంటలకు ప్రారంభమవుతుంది. అదే సమయంలో ఈ ఏకాదశి తేదీ జూలై 17వ తేదీ రాత్రి 9:02 గంటలకు ముగుస్తుంది. కనుక తొలి ఏకాదశి ఉపవాసం జూలై 17, 2024 బుధవారం రోజున చేయాల్సి ఉంటుంది.
2024 దేవశయని ఏకాదశి ఉపవాసం ఎప్పుడంటే ఏకాదశి ఉపవాసం ఉన్నవారు మర్నాడు అంటే ద్వాదశి తిది సూర్యోదయం తర్వాత మాత్రమే ఏకాదశి వ్రతం విరమిస్తారు. ద్వాదశి తిథి ముగిసేలోపు ఏకాదశి వ్రతం విరమించాలి.తొలి ఏకాదశి 2024 ఉపవాసం విరమించే శుభ సమయం తొలి ఏకాదశి వ్రతం విరమించడానికి సరైన సమయం జూలై 18న ఉదయం 5:35 నుంచి 8:20 వరకు ఉంది.

మిగతా 2లో..

# పెండింగ్లో ఉన్న నక్కలగండి ప్రాజెక్టు పూర్తికి నిధులు కేటాయించాలి

## పల్లా నర్సింహా రెడ్డి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు




దేవరకొండ జనం సాక్షి జూలై 16
పెండింగ్లో ఉన్న నక్కలగండి ఎస్ఎల్ బి సి సొరంగం ప్రాజెక్టు పూర్తికి ఈ బడ్జెట్లో సరిపడ నిధులను కేటాయించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి అన్నారు. మంగళవారం నాడు సిపిఐ ఎల్లారెడ్డి భావి గ్రామ ఈ శాఖ సమావేశం మావిళ్ల వెంకటయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పల్లా నర్సింహా రెడ్డి మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం మూలంగా నక్కలగంటి ప్రాజెక్టు పూర్తి కాలేదని విమర్శించారు. నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బడ్జెట్లో అధిక నిధులు కేటాయించి,సాగునీటి రంగానికి నిధులు కేటాయించి, ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ,రేషన్ కార్డులు , ఇళ్ల స్థలాలు,పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పల్లా రంగారెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు,శాఖ కార్యదర్శి శ్రీపతి భూపాల్ రెడ్డి,జక్కా మాధవరెడ్డి, ఇట్టెం బాల్ రెడ్డి, చిత్తరి శ్రీరాములు,చిత్తరి తిరుపతయ్య,మావిళ్ల ముత్తయ్య,కాటం మొగిలమ్మ, తోటకూరి ఇద్దమ్మ,జక్కా లింగారెడ్డి,జక్కా మధుసూదన్ రెడ్డి,కడారి నాగరాజు, ఇట్టెం కృష్ణా రెడ్డి, తోటకూరి సత్యనారాయణ, నక్క నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక భరోసాగా సీఎం సహాయ నిధి

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**రామన్నపేట, జూలై 16 (జనంసాక్షి)** అభాగ్యులకు అండగా ఆర్థిక భరోసాగా సీఎం సహాయ నిధి నిలుస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. పన్నాలగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని 72 మందికి 22 లక్షల 84 వేల 500 వందల రూపాయలు సీఎం సహాయ నిధి కింద మంజూరు అయిన చెక్కులను మంగళవారం లబ్దిదారులకు అందజేశారు.ఇందులో భాగంగా రామన్నపేట మండలంలోని మునిపంపుల గ్రామానికి చెందిన యాదాసు చిన్న లింగయ్య కు సిఎం ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదగా వారి కుమారుడు నర్సింహ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి మేనిఫెస్టో కమిటీ మెంబర్ చామల శ్రీనివాస్, నకిరేకల్ పిఏసిఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, అన్ని మండలాల అధ్యక్షులు, ఆయ గ్రామాల్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే మొహర్రం.. త్యాగానికి ప్రతీక..

గుర్తుగా పంజాలను ఊరేగించి సంతాపం ప్రకటిస్తారు మొహర్రం అనేది వాస్తవానికి పండగ కాదు ఇస్లాం క్యాలడర్ ప్రకారం తొలి మాసాన్ని మొహర్రం నెలగా పిలుస్తారు అయితే ఈ నెలలోని పదో రోజుకు ఓ ప్రత్యేకత ఉంది ముహ్మద్ ప్రవక్త ధర్మం కోసం అన్యాయాలను, ఆక్రమాలను నిరసించారు పాలితులు ప్రజల సంక్షేమం కోసం పాటుపడాలని జనమంతా సుఖసంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు ముహమ్మద్ ప్రవక్త మరణానంతరం హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ హజ్రత్ అలీ, హజ్రత్ ఉమర్ సైతం సుపరిపాలన అందించారు అయితే, వీరి తర్వాత వచ్చిన మావియా చక్రవర్తి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేశాడు అనంతరం యజీద్ తనను తాను ఖలీఫాగా ప్రకటించుకుని రాక్షస పాలన సాగించాడు చెడు అలవాట్లకు బానిసైన యజీద్ ప్రజల్ని పీక్కుతినడం ప్రారంభించాడు దీంతో అతడి దురాగతాల్ని హజ్రత్ హుస్సేన్ ఎదురించి ప్రజల పక్షాన నిలిచాడు శాంతి కోసం హజ్రత్ ఇమాం హుస్సేన్ చేసిన ప్రతిపాదనల్ని యజీద్ తోసిపుచ్చి యుద్ధం ప్రకటించాడు మొహర్రం నెల ఒకటో రోజున ఇరాక్‌లో కర్బలా మైదానంలో యుద్ధం ప్రారంభమైంది యజీద్ సైన్యం హజ్రత్ ఇమాం హుస్సేన్ తోపాటు కుటుంబసభ్యులను చిత్ర హింసలకు గురిచేసి, మహిళలు, పసి పిల్లలను సైతం పాశవికంగా హతమార్చిందు మొహర్రం నెల 10వ రోజు సాయంత్రం నమాజ్ చేస్తున్న సమయంలో హజ్రత్ ఇమాం హుస్సేన్‌ను శత్రుసైన్యం చుట్టుముట్టింది ప్రార్థనలో భాగంగా సజ్దా చేస్తున్న సమయంలో భూమిపై తల ఆన్చడంతో వెంటనే శత్రు సైన్యం హజ్రత్ ఇమాం హుస్సేన్ శిరస్సును ఖండించింది అనంతరం ఇమాం హుస్సేన్ తలతో సైన్యం ఊరేగుతూ విజయోత్సవం జరుపుకుంటుంది శత్రువుల చేతిలో 70 మంది వరకు ముహమ్మద్ ప్రవక్త వంశానికి చెందిన వారు అమరులౌతారు ఈ సందర్భంలో హజ్రత్ ఇమాం హుస్సేన్ ఆ తెగకు శాపం పెడతారు ఈ తెగకు ఎప్పటికీ మోక్షం ఇవ్వొద్దని అల్లాహ్‌ను ప్రార్థిస్తూ ప్రాణాలు విడుస్తాడు యుద్ధానంతరం యాజిద్ తెగకు చెందిన వారు పశ్చాతాపం చెంది దేవుడా మేం తప్పు చేశాం దైవ ప్రవక్త అయిన ముహ్మద్ ప్రవక్త వంశానికి చెందిన వారిని మా చేతులతో హతమర్చాం కాబట్టి మమ్మల్ని మన్నించమని గుండెల మీద చేతులతో బాదుకుంటూ బిగ్గరగా ఏడుస్తూ నిప్పులపై నడుస్తారు అప్పటి నుంచి ప్రారంభమైన సంప్రదాయం నేటికీ కొనసాగుతోంది

మరోవైపు ముహమ్మద్ ప్రవక్త కుటుంబానికి చెందిన వ్యక్తులు అమరులైన సందర్భంగా వారికి సంతాపంగా అరబ్‌వాసులు రెండు రోజుల పాటు ఉపవాస దీక్ష పాటిస్తారు మొహర్రం నెలలోని 10, 11 రోజుల్లో ఉపవాస దీక్ష పాటించడాన్ని ముస్లింలు పవిత్రంగా భావిస్తారు మొహర్రం నెలలో ముస్లింలు తమ ఇళ్లలో ఎలాంటి శుభకార్యాలు నిర్వహించరు ఇస్లాంను వ్యాపింపజేసేందుకు తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన హజ్రత్ ఇమాం హుస్సేన్ కు సంతాపం తెలిపే ఉద్దేశంతో దీన్ని పాటిస్తారు.

## సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

నకిరేకల్ జూలై16(జనం సాక్షి):

నిరుపేదలకు అండగా ఆర్థిక భరోసాగా సీఎం సహాయ నిధి నిలుస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం నాడు నకిరేకల్ లోని పన్నాలగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో నియెజకవర్గ పరిధిలోని 72 మందికి సీఎం సహాయ నిధి కింద మంజూరైన 22లక్షల 84 వేల రూపాయల విలువ గల చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని అన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మెనీఫెస్టో కమిటీ మెంబర్ చామల శ్రీనివాస్, నకిరేకల్ పిఏసిఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, చిట్యాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# నేడే తొలి ఏకాదశి



జూలై 18వ తేదీ ఉదయం 8.44 గంటలకు ద్వాదశి తిథి ముగుస్తుంది.

దేవశయని ఏకాదశి ఉపవాసం ఎలా చేయాలంటే

ఏకాదశి పారణ సమయం ఉదయం. ఉపవాసం ఉన్నవారు ఉదయం సమయంలో పారణం చేయలేకపోతే.. ద్వాదశి తిథి రోజున ఉదయం స్నానం చేసి.. విష్ణువుని పూజించాలి. అనంతరం బ్రాహ్మణులకు అన్నదానం చేసి ఆ తర్వాతే ఉపవాసం విరమించాలీ.

విష్ణువుకు తులసి అంటే చాలా ఇష్టం. కనుక తులసి లేని విష్ణువు పూజ అంగీకారం కాదని విశ్వాసం. అందుకే విష్ణువు కోసం చేసే పూజ, ఉపవాసంలో తులసిని తప్పనిసరిగా ఉపయోగించాలి. ఏకాదశి వ్రతం విరమించాలంటే తులసి దవళంను నోట్లో వేసుకోవచ్చు.

విష్ణువు ఉసిరి చెట్టుపై నివసిస్తాడని భావిస్తారు. అందుకే ఏకాదశి వ్రతంలో ఉసిరికాయకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఉసిరికాయను భుజించడం ద్వారా ఏకాదశి వ్రతం చేసినందుకు పిల్లలకు శుభం కలుగుతుంది. సంతానానికి అదృష్టం, ఆరోగ్యం, సంతోషం కలుగుతుంది.

ఏకాదశి వ్రతం విరమణ సమయంలో తప్పనిసరిగా అన్నం తినాలి. ఏకాదశి ఉపవాసం రోజు అన్నం తినడం నిషిద్ధం..అయితే ద్వాదశి రోజు అన్నం తినడం ఉత్తమమైనదిగా భావిస్తారు. ఏకాదశి నాడు అన్నం తినడం వల్ల సరీసృపాల రూపంలో జన్మిస్తారని, ద్వాదశి నాడు అన్నం తిని ఉపవాస దీక్ష విరమించడం వల్ల ఈ రూపం నుంచి విముక్తి లభిస్తుందని మత విశ్వాసం.

**ఏకాదశి వ్రతం చేసే సమయంలో ఈ వస్తువులను ఉపయోగించకండి**

ఏకాదశి వ్రతం పాటించేటప్పుడు పొరపాటున కూడా ఆహారంలో కొన్ని వస్తువులను ఉపయోగించకూడదు. ముల్లంగి, బెండకాయ, ఆకుకూరలు, కాయధాన్యాలు, వెల్లుల్లి-ఉల్లిపాయలు మొదలైన వాటిని ఉపవాసం విరమించేటప్పుడు ఉపయోగించడం నిషేధించబడింది. బెండకాయ పిత్త దోషాన్ని పెంచుతుంది. ఉత్తేజపరుస్తుంది. ఇక కాయధాన్యాలు అపవిత్రమైనవిగా పరిగణించబడతాయి. ముల్లంగిలో చల్లని స్వభావం ఉంటుంది, అందుకే ఉపవాసం చేసిన వెంటనే ఆరోగ్యానికి మంచిది కాదు. వెల్లుల్లి, ఉల్లిపాయలు తామసిక ఆహారం అందువల్ల వీటిని పూజ సమయంలో ఉపయోగించడం నిషేధించబడింది. వీటిని తినడం వల్ల ఉత్సాహం, కోపం, హింస, అశాంతి వంటి భావాలు కలుగుతాయని నమ్ముతారు.

**దేవశయని ఏకాదశి ఉపవాసం ప్రాముఖ్యత**

దేవశయని ఏకాదశి రోజు నుండి 4 నెలల పాటు శ్రీ మహా విష్ణువు యోగ నిద్రలోకి వెళ్తాడు. మొత్తం నాలుగు నెలల పాటు యోగ నిద్రలోనే ఉంటాడని ఒక మత విశ్వాసం. ఈ సమయంలో విశ్వ నిర్వహణ శివుని చేతిలో ఉంటుంది. విష్ణువు నిద్రించే ఈ నాలుగు నెలలను చాతుర్మాసం అంటారు. ఈ నాలుగు మాసాలలో శ్రావణ, భాద్రపద, అశ్వినీ, కార్తీక మాసాలు ఉన్నాయి. చాతుర్మాసం ప్రారంభం నుండి వచ్చే నాలుగు నెలల వరకు వివాహం మొదలైన శుభకార్యాలన్నీ నిషిద్ధం. తొలి ఏకాదశి రోజున ఉపవాసం ఉండటం, విష్ణు, లక్ష్మిదేవిలను పూజించడం ద్వారా జీవితంలో సుఖ సంతోషాలు, సిరి సంపదలు ఉంటాయని విశ్వాసం.

# లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రమాణ స్వీకార మహోత్సవం

**సమాజం లయన్స్ క్లబ్ వైపు చూస్తుంది - సమాజంలోని పేదవారి అవసరాలు తీర్చడమే లయన్స్ క్లబ్ ముఖ్య ఉద్దేశం - లయన్స్ క్లబ్లో పని చేయడం మా పూర్వజన్మ సుకృతం - పేదవారి ముంగిటకి సేవా కార్యక్రమాలు తుసుకెళ్తాము**



దేవరకొండ జనం సాక్షి జులై 16

లయన్స్ క్లబ్ ప్రపంచవ్యాప్తంగా ప్రతిరోజు కోటి రూపాయల తో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని లయన్ అమరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం దేవరకొండ లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం చేయించి మాట్లాడుతూ 2025 లక్ష్యంగా కోటి 15 లక్షల మంది ని లయన్స్ క్లబ్లో చేర్చుకోవడానికి ముందుకు వెళుతుందని తెలిపారు. పేదవారి యొక్క ఆకలిని అవసరాలను గుర్తించి వారి వద్దకు వెళ్లి సేవ చేసే ఏకైక సంస్థ లయన్స్ క్లబ్ అన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కోశాధికారులను ఎన్నుకొని వారిచే ప్రతిజ్ఞ చేయించారు. లైన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ అధ్యక్షులుగా వస్కుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా సముద్రాల ప్రభాకర్, కోశాధికారిగా చిలుకూరి నిరంజన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర అధ్యక్షులుగా కోరెళ్ళ కృష్ణ చారి, ప్రధాన కార్యదర్శిగా మాకం మహేష్, కోశాధికారిగా నామ దామోదర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర అధ్యక్షు రాలుగా శివపార్వతి శ్రీరామదాసు, ప్రధాన కార్యదర్శిగా పగిడిమర్రి అలివేలు మంగ, కోశాధికారిగా మిరియాల మధుబాల ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమం లో వారు మాట్లాడు తూ పేదవారిని గుర్తించి వారి ముంగిటకు వెళ్లి సేవా కార్యక్రమాలు నిర్వహించడం కోసం లైన్స్ క్లబ్ పనిచేస్తుందని తెలిపారు. విద్యా వైద్యం ఆరోగ్యంతో పాటు ఉచితంగా కంటి పరీక్షలను నిర్వహించి అత్యధికంగా దేవరకొండ నియోజకవర్గం లో కంటి శాస్త్ర చికిత్సలు చేయించిన సంస్థ లైన్స్ క్లబ్ అని పేర్కొన్నారు. తాను ఏడాది కాలంలో అత్యంత గొప్ప కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రయత్నం చేస్తానని తెలిపారు. సమాజం లయన్స్ క్లబ్ వైపు చూస్తుందని వారి నమ్మకానికి వమ్ము చేయకుండా తన పిఎస్టి లతో కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తారని పేర్కొన్నారు. ఆ తరహాలో మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి లయన్స్ లయన్ తీగల మోహన్ రావు , ప్రమాణస్వీకార అధికారులు లయన్ అమరేందర్ రెడ్డి, కె వి ప్రసాద్ ,ఎన్ మోహన్ రెడ్డి , జోన్ చైర్మన్ వనం బిక్షమయ్య, సముద్రాల ధనంజయ, గాజుల రాజేష్ ,చీదెళ్ళ వెంకటేశ్వర్లు, వనం శ్రీనివాసులు, పగిడిమర్రి శ్రీనివాసులు, లయన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన అంగన్వాడి హెల్పర్లకు టీచర్లుగా ప్రమోషన్ ఇవ్వాలి:సిఐటియు



నల్గొండటౌన్, జులై 16(జనంసాక్షి)
అర్హత కలిగిన అంగన్వాడి హెల్పర్లకు టీచరుగా పదోన్నతి కల్పించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె విజయలక్ష్మి కోరారు.మంగళవారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారి మహిళా శిశు సంక్షేమ శాఖ సక్కుబాయి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత ఉండి అంగన్వాడీ హెల్పర్ గా పనిచేస్తూ అనుభవం కలిగిన వారికి పదోన్నతులు కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. 60 సంవత్సరాల వయసు కారణంగా రిటైర్మెంట్ అవుతున్నవారు, సూపర్వైజర్ గా పదోన్నతి పొందిన వారి స్థానాలలో హెల్పర్లకు పదోన్నతులు కల్పించిన తరువాత ఖాళీ పోస్టులు చూపించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ నలగొండ ప్రాజెక్టు అధ్యక్షురాలు పి సరిత యూనియన్ నాయకులు పి.అనిత ఏ.ఇందిరా టి లక్ష్మి, బి.నళిని జి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఐద్వా మహిళా సంఘం మండల మహాసభ




## - 12 మందితో నూతన కమిటీ ఎన్నిక...

**బూర్గంపహాడ్ జూలై 16 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక సిపిఎం పార్టీ కార్యాలయంలో శనివారం 2వ ఐద్వా మహిళ సంఘం మండల మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కమిటీ సభ్యురాలు సీత మహాలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షురాలు లీలావతి పాల్గొని మహిళలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించాలని, ఆరు నెలల పాప దగ్గర నుండి 60 సంవత్సరాల వయసు ఉన్న మహిళలపై లైంగిక వేధింపులు, అత్యాచారం, ఆఖరికి ప్రాణాలు తీస్తున్నారని, ఇలాంటి అరాచకాలపై పోరాటాలకు మన దేశంలో మహిళలు ముందుకు రావాలని, ఇలాంటి దుర్మార్గమైన వ్యక్తుల్ని శిక్ష పడే అంతవరకు మహిళా సంఘం పోరాడుతుందని, కేంద్ర ప్రభుత్వం మహిళా వ్యతిరేక చట్టాలు చేస్తున్నారని, వాటిని తిప్పి కొట్టాలని మహిళలకి రక్షణ లేకుండా చేస్తున్నారని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్పు చేయాలని చూస్తున్న మతోన్మాద మతతత్వ శక్తుల్ని తరిమికొట్టాలని అన్నారు. కులాల మతాల తో ఓట్లు కోసం మహిళల్ని అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అందుకు ప్రజల పక్షాన నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు. నూతన కమిటీని 12 మందితో ఎన్నుకోవడం జరిగిందని ఈ క్రమంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాపినేని సరోజన, కౌలూరి నాగమణి, బత్తుల ద్రౌపతి, రామ వీరమ్మ, దాసరి పద్మ, టీ అరుణ తదితరులు పాల్గొన్నారు.

# పేద బడుగు బలహీన దళిత వర్గాల ప్రజల అభ్యున్నతికై కృషి చేయాలి

## తెలంగాణ ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు



నల్గొండ, జులై 16 (జనంసాక్షి) హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్గా నగారి ప్రీతం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ తెలంగాణ రెండవ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్గా నల్గొండ జిల్లా వ్యక్తి రావడం సంతోషమైన విషయం కావున పేద బడుగు బలహీన దళిత వర్గాల ప్రజల అభ్యున్నతికై కృషి చేయాలని ఆయనను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్, రాష్ట్ర కార్యదర్శి తరుణ్ కొండేటి నరేష్ కుమార్, అలంపల్లి కొండన్న పాల్గొన్నారు.



# దోరేపల్లి గ్రామవాసి ఎండి ఖదీర్ కు రసాయన శాస్త్రంలో ఎంజియు నుండి డాక్టరేట్

నల్గొండ, జులై 16(జనంసాక్షి)
ఎంజియూ రసాయన శాస్త్ర ఆధ్యాపకులు దోమల రమేష్ పర్యవేక్షణలో “సింథసిస్ క్యారెక్టరైజేషన్ బయోలాజికల్ యాక్టివిటీ అండ్ డాకింగ్ స్టడీస్, ఆఫ్ న్యూ 1, 3, 4 ఆక్సా డయాజోల్-2 అమీన్ ఆఫ్ 1,8 నాఫ్తెరిడి 3 ఫినాక్సి ఫినైల్ , టాలిల్ అండ్ స్కిప్ బేస్ డెరివేటివ్స్” అంశంపై పరిశోధన చేసి తన పరిశోధన గ్రంథాన్ని సమర్పించి డాక్టరేట్ పట్టా అందుకున్నారు.తన పరిశోధన ఫలితాలను వివరిస్తూ ఈ ఉత్పన్నాలను యాంటీ క్యాన్సర్ యాంటీ ఫంగల్ మరియు ఆంటీ బ్యాక్టీరియల్ గా ఉపయోగించవచ్చునన్నారు. ఖదీర్ ప్రస్తుతం హైదరాబాదులోని సివిఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో సీనియర్ ఆధ్యాపకులుగా సేవలందిస్తున్నారు. సామాన్య కుటుంబం నేపథ్యం నుండి వచ్చిన ఖదీర్ అంచలంచలుగా ఎదుగుతూ డాక్టరేట్ పట్టా అందుకోవడం గ్రామీణ పేదలకు స్ఫూర్తి దాయకం అని డా దోమల రమేష్ అన్నారు. తనకు పరిశోధన క్రమంలో సహకరించిన గురువులకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

# రుణమాఫీ పై ప్రభుత్వం కొర్రీలు ఎందుకు?



**పాలకీడు (జనంసాక్షి) :**
రుణమాఫీ కోసం ప్రభుత్వం పెట్టిన కొర్రీలు చూస్తుంటే ప్రభుత్వంపై ఆర్థిక భారం తగ్గించుకునే ప్రయత్నంలో భాగమే నని సిపిఎం మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ అన్నారు. ఆయన పాలకవీడు మండల కేంద్రంలో మాట్లాడుతూ రేషన్ కార్డులు పాస్ పుస్తకాలు లేని రైతులు లక్షల్లో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ధరణి సమస్యల వల్ల చాలా మందికి పాస్ పుస్తకాలు రాలేదని రేషన్ కార్డు పాస్ పుస్తకాలు ఉంటేనే రుణమాఫీ వర్తిస్తుందని నిబంధనలు పెట్టడం సరికాదన్నారు. రీషెడ్యూల్ చేసుకున్న రైతులకు కూడా రుణమాఫీని వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా 2 లక్షల పైబడి రుణమున రైతులకు మొత్తం చెల్లించిన తర్వాతే రుణమాఫీ చేస్తాననడం సరికాదని కటాఫ్ తేదీ మధ్యలో ఉన్న రుణాలన్నీ మాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# రేవంత్ సర్కారుకు రైతులంటే చిన్న చూపెందుకు?

## మండల రైతు బంధు సమితి మాజీ కన్వీనర్ బచ్చు రామకృష్ణ



మర్రిగూడ, జూలై 16 , జనం సాక్షి:
మర్రిగూడ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలం చెందితే ప్రజలకు రైతాంగానికి క్షమాపణలు చెప్పి కిం కర్తవ్యాన్ని శోధించాలి కానీ మార్గదర్శకాలు, అభిప్రాయ సేకరణ, రేషన్ కార్డు ప్రామాణికమంటు రోజుకో కొత్త కథతో తెలంగాణ రైతాంగాన్ని అయోమయంలో పడవేసి వ్యవసాయానికి దూరం చేసే పనిలో పడ్డారని మర్రిగూడ మండల రైతు బంధు సమితి మాజీ కన్వీనర్ బచ్చు రామకృష్ణ అన్నారు రైతుల రుణమాఫీ విషయంలో గత ప్రభుత్వాలు ఏ విధానాన్ని అవలంబించాయో అదివదిలి రైతులకు ఇచ్చిన హామీలకు ఎలా కోత పెట్టాలని చూస్తే సహించబోమని వారు అన్నారు సకాలంలో రైతు భరోసా రుణమాఫీ చేతికందక రైతాంగం అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు రైతులకు ప్రభుత్వాలు చేసే సహాయాలు అవి ఏమాత్రానికి సరిపోతాయని ఆరు కాళ్ల కష్టపడినా వ్యవసాయం మాత్రం దైవా దీనమైందని ప్రభుత్వమన్నది రైతు సంక్షేమానికి ఎంత చేసిన తక్కువేనని ఆయన అన్నారు పథకాల అమలుకు ప్రభుత్వం విధించుకున్న ఆగస్టు తో రైతులకు ఇచ్చిన హామీలను అమలుపరచకపోతే రైతులందరం కలిసి ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు రాష్ట్రంలో ఎటు చూసినా నిరుద్యోగుల పోరాటాలు మహిళలపై చిన్నారులపై అరాచకాలు, దోపిడి, దొంగతనాలు నిత్య కృత్యమైనవని అవి వదిలి ప్రభుత్వం అనివిచివేతలు కక్ష సాధింపులకు తప్ప రాష్ట్రంలో ప్రభుత్వం నడుస్తున్నట్టుగా అగుపించడం లేదన్నారు గత కెసిఆర్ గారి పాలనలో తెలంగాణ రాష్ట్ర రైతాంగం ప్రజలు సుభిక్షంగా ఉండేవారని వారు గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట మర్రిగూడ మండల బారాస ఎస్టీ సెల్ అధ్యక్షుడు గోపి నాయక్ మర్రిగూడ గ్రామ రైతుబంధు సమితి మాజీ కోఆర్డినేటర్ బండ రమేష్ బారాస మర్రిగూడ గ్రామ శాఖ అధ్యక్షుడు రాపోలు యాదగిరి, ఎండి గౌస్, కొన్రెడ్డి యాదయ్య, ప్రకాష్, నరేష్, తరుణ్ తదితరులు ఉన్నారు.

# మేళ్లచెరువు గ్రామపంచాయతీ సెక్రటరీకి వినతి




మేళ్లచెరువు (జనం సాక్షి ) గ్రామంలో సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, మరియు మేళ్లచెరువు గ్రామం మొత్తం బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని, దోమలు రాకుండా దోమల మందు చల్లించాలని, రాబోయేది వర్షాకాలం కావున మేళ్లచెరువు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, మేళ్లచెరువు మండల డివైఎఫ్ఐ కార్యదర్శి భావన ఆదినారాయణ కార్యదర్శి కి వినతి పత్రం అందజేశారు.

# గురుకుల పాఠశాల సమస్యలు పరిష్కరిస్తాం

## వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హామీ..

## సిపిఐ(ఎం) పోరాటంతో కదిలిన యంత్రాంగం



వైరా ,జులై16(జనంసాక్షి)
వైరా మండలం రెబ్బవరం గ్రామంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల సమస్యలను పరిష్కరించాలని, 750 మంది విద్యార్థినీలు ఉన్న గురుకుల పాఠశాలకు సొంత భవనాలు, మరుగుదొడ్లు, కనీస సౌకర్యాలు లేక పేద విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను, స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, వివిధ శాఖల అధికారుల దృష్టికి సిపిఐ(ఎం) నేత భూక్యా వీరభద్రం తీసుకురావడంతో సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం దృష్టి సారించారు. గత ఆదివారం సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, వైరా నియోజకవర్గం ఇన్చార్జి భూక్యా వీరభద్రం, పార్టీ మండల కార్యదర్శి తోట నాగేశ్వరావు, మండల కార్యదర్శివర్గ సభ్యులు తూము సుధాకర్, ఎస్ఎఫ్ఐ వైరా డివిజన్ కార్యదర్శి కోట ప్రేమ్ లతో కలిసి గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా 750 మంది విద్యార్థినీలకు సరిపడా స్నానపు గదులు, మరుగుదొడ్ల సదుపాయం లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, పురుగుల బియ్యం అన్నం పెడుతున్నారని, ఆర్.ఓ.ఆర్ వాటర్ ప్లాంట్ చెడిపోయి 6 నెలలు అవుతున్న ఇప్పటివరకు మరమ్మతులు చెపట్టలేదని, వీధి లైట్లు లేక రాత్రిపూట పురుగులు, పాములు వస్తున్నాయని విద్యార్థినీలు సిపిఎం బృందంతో తమ ఆవేదన వ్యక్తం చేయడంతో సిపిఎం నేత భూక్యా వీరభద్రం సంబంధిత వివిధ శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను వేంటనే పరిష్కారించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తల్లిదండ్రులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. మొబైల్ టాయిలెట్ ఏర్పాటు చేయాలని, వాటర్ ప్లాంట్ బాగు చేసి పరిశుభ్రమైన మంచినీరు అందించాలని, అధికారులను, సన్న బియ్యం సరఫరా చేయాలని స్థానిక తాహశీల్దార్ ను, వీధి లైట్లు ఏర్పాటు చేయాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, మెడికల్ క్యాంపు ఎర్పాటు చేయాలని జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ మాలతిని కోరారు. సోమ వారం ఎస్ఎఫ్ఐ వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాల సమస్యలను పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు. సోమవారం రాత్రి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, సిపిఎం నేత భూక్యా వీరభద్రంతో కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు గురించి ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఒకటే భవనంలో రెండు గురుకుల పాఠశాలలు నిర్వహించటం, 750 మంది విద్యార్థులకు ఐదు టాయిలెట్స్, బాత్ రూమ్స్ ఉండటం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని, డార్మటరీలు, డైనింగ్ హాల్, మంచినీటి సమస్య ఇబ్బందిగా ఉంటుంది తెలిపారు. ప్రభుత్వం ద్వారా మరో భవనాన్ని కేటాయించాలని, విద్యార్థుల అవస్థలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ వారం రోజుల్లో మరో భవనానికి విద్యార్థినీలను మార్చి మౌలిక వసతులు కల్పిస్తామని, ఇతర సమస్యలను కూడా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గురుకుల పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## వెండి కిరీటాలు బహుకరణ

**పెనుబల్లి, జులై 15(జనం సాక్షి )**
పెనుబల్లి మండలం ముత్తగూడెం గ్రామంలో కొలువైయున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలోని ఉత్సవమూర్తులకు, అదెగ్రామానికి వేమిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, పద్మావతి ల దంపతులు సోమవారం రూ. 1.20 లక్షలు విలువ కలిగిన వెండి కిరీటాలను సమర్పించారు, శ్రీ సీతా రామాంజనేయ స్వామి ఆలయంలో వేద మంత్రోచ్చరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి వెండి కిరీటాలను బహుకరించారు,ఈ సందర్భంగా వేమిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, పద్మావతి వారి కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సై స్వప్నకు శుభాకాంక్షలు

**చంద్రుగొండ జులై 16 (జనంసాక్షి ):**
చంద్రుగొండకు నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన గంజి స్వప్నను పలువురు మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరి సహకారం ఉండాలని కోరారు. ఎస్సై ను కలిసిన వారిలో మండల కాంగ్రెస్, బిఆర్ఎస్, బీజేపీ నాయకులు ఉన్నారు.

## పామాయిల్ తోటలు పరిశీలన

ఆళ్లపల్లి జులై 16 (జనంసాక్షి)
మండలంలోని పలు పామాయిల్ తోటలను డివిజనల్ అధికారి బాలకృష్ణ , హెచ్ ఓ స్రవంతి ఆధ్వర్యంలో మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మద్దెల వెంకటేశ్వర్లు అనే రైతు 5 ఎకరాల పామాయిల్ తోటను పరిశీలించి రైతును అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో రైతులందరూ పామాయిల్ తోటలు వేసుకోవాలని సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఐటిఐ లో రెండవ విడత ప్రవేశాలకు దరఖాస్తుల గడువు పొడిగింపు

**-గడువు చివరి తేదీ జూలై 20 పొడగింపు**

**-సప్లమెంటరీలో పదవ తరగతి పాస్ అయిన వారికి సదవకాశం**



మణుగూరు, జూలై 16 (జనంసాక్షి):
ఐటిఐ లో రెండవ విడత ప్రవేశాలకు దరఖాస్తుల గడువు పొడిగిస్తున్నట్లు జిల్లా కన్వీనర్ మణుగూరు ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మణుగూరు ప్రభుత్వ ప్రైవేటు ఐటీఐ లలో రెండో విడత ప్రవేశాల కోసం ఈనెల 4 నుంచి 15 వరకు దరఖాస్తులు చేసుకోవాల్సి ఉండగా గడువు తేదీని ఈ నెల 20 వరకు పొడిగించారని తెలిపారు. మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లోని ఎలక్ట్రిషన్, ఫిట్టర్, డ్రాఫ్ట్ మెన్ సివిల్, డీజిల్ మెకానిక్ ,కంప్యూటర్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ (కోప ) కోర్సు లలో సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. అర్హత ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈనెల 20 లోగా సమీపంలోని ప్రభుత్వ ఐటిఐ లో దరఖాస్తులు ఆన్లైన్ చేసుకోవడానికి ప్రత్యేక సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. %షుషు. ఉ్‌వశ్రీఖఅస్త్రఖఉ. స్త్రశీజ.ఱఅ% అనే వెబ్సైట్ లో దరఖాస్తు చేసుకోవచ్చును. ఇటీవల సప్లమెంటరీలో పదవ తరగతి పాస్ అయిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మొదటి విడత దరఖాస్తు చేసుకొని సీటు రానివారు ఆప్షన్ పెట్టుకోవాలని తెలిపారు. పూర్తి వివరాల కోసం చరావాణి నంబర్ 9440206990కు కాల్ చేసి సమాచారం పొందగలరు.

## ఉద్యోగ అర్హత పరీక్షకు గడువివ్వాలి

**చంద్రుగొండ జులై 16(జనంసాక్షి ):**
ఉద్యోగ అర్హత పరీక్షలకు ప్రభుత్వం కొంత సమయాన్ని కేటాయించాలని మండల నిరుద్యోగుల సంఘం బాధ్యులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానికంగా జరిగిన నిరుద్యోగుల సంఘం సమావేశంలో మాట్లాడారు..డీఎస్సీ, గ్రూప్ 2, త్రీ కి సిలబస్ వేరుగా ఉండటం వలన దానికి సంబంధించిన కంటెంట్ అధ్యాయాలు ఎక్కువగా ఉన్నాయని చదవడానికి కొంత సమయం ఇవ్వాలని కోరారు. గ్రూప్ 2, గ్రూప్ 3, భర్తీల సంఖ్య పెంచాలన్నారు. నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. ఈ సమావేశంలో మండల నిరుద్యోగ సంఘం నాయకులు మిరియాల మోహన్ రావు, బడుగు. సాయి, రాయి .రాజా ఇల్లంగి. బాలకృష్ణ, కిషోర్, లత, చండి, కావ్య తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికుల ఏరియర్స్ ను చెల్లించాలి - ఐ ఎఫ్ టి యు

**- ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి**

**-పి ఆర్ సి నివేదిక ప్రకారం జీతాలు పెంచాలి..**

**-కార్మికుల జీతాలు ప్రతి నెల 10 తేదీ లోపు చెల్లించాలి**

మణుగూరు,జూలై 16 (జనంసాక్షి):
మున్సిపల్ కార్మికుల ఏరియర్స్ ను వెంటనే చెల్లించాలని ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి మున్సిపల్ అధికారులను కోరారు. మంగళవారం మున్సిపల్ కార్మికుల ఏరియర్స్ విషయమై మున్సిపల్ కమిషనర్ ని కలిసి కార్మికుల సమస్యల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పి ఆర్ సి నివేదిక ప్రకారం అన్ స్కిల్డ్ కార్మికులకు రూ.15,600 , సెమీస్కిల్డ్ కార్మికులకు రూ.19,500, స్కిల్డ్ కార్మికులకు రూ.22,750 రూపాయలు 2021 జూన్ నుంచి అమలు కావలసి ఉండగా 2023 మే నుంచి మణుగూరు మున్సిపల్ కార్మికులకు అమలు చేశారని అన్నారు. సుమారుగా రెండు సంవత్సరాల ఏరియర్స్ మున్సిపల్ కార్మికులకు రావాల్సి ఉందన్నారు. ఈ విషయం గురించి మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడగా నిధుల కొరత వలన గతంలో ప్రతినెల జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితి ఉండేదని, దానిని అధిగమించి కార్మికుల జీతాలు ప్రతినెల చెల్లిస్తున్నామని, ఏరియర్స్ కూడా నిధుల వెసులుబాటు చూసుకొని తప్పకుండా చెల్లిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం వీలైనంత త్వరగా ఏరియర్స్ చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు మణుగూరు ఏరియా కార్యదర్శి బి. మల్సూర్, తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్, ఐ ఎఫ్ టి యు నాయకులు ఎం. రాజేందర్, పీ. లక్ష్మీనారాయణ, ఆర్. వెంకటేశ్వర్లు, పి. నరసింహారావు, త్రిమూర్తులు, తదితరులు పాల్గొన్నారు.



## మొక్కలు నాటండి పర్యావరణాన్ని పరిరక్షించండి..

**ఖమ్మం టౌన్,జులై16(జనంసాక్షి)**

మనుషులు ఆక్సిజన్ పీల్చుకొని కార్బన్డయాక్సైడ్ విడుదల చేస్తారు.. మొక్కలు చెట్లు కార్బన్డయాక్సైడ్ తీసుకుని ఆక్సిజన్ విడుదల చేస్తాయి అని 8 వ డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులుతున్నారు..మంగళవారం స్థానిక 8 వ డివిజన్ వైస్సార్ నగర్ లో న్యూ లక్ష్య స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో టమాట నారు / మొక్కలు బంతిపూల నారు / మొక్కలు పంపిణీ చేయడం జరిగింది.. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ లకావత్ సైదులు మాట్లాడుతూ సకాలంలో వానలు రావాలన్నా పంటలు పండాలన్న ప్రకృతి సమతౌల్యత అవసరమని ఆయన అన్నారు.. సకాలంలో వర్షాలు వస్తే పంటలు పండుతాయని ప్రజల సుభిక్షంగా ఉంటారని ఆయన పేర్కొన్నారు.. భూమి మీద 100 కి 33 ఎకరాలలో అటవీ ప్రాంతం మొక్కలు ఉండాలని ఆయన అన్నారు.. మొక్కల ి చెట్లు వలన ప్రజలకు జీవరాశికి అనేక ఉపయోగాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.. మొక్కలు అటవీ ప్రాంతం తగ్గిపోతే వర్షాలు లేకపోవడం కరువు సంభవించడం, లేకపోతే అతిగా వర్షాలు పడతాయని ఆయన అన్నారు.. అందువలన ఇలాంటి ప్రకృతి వైపరీత్యాలు జరగకుండా ఉండాలి అంటే పర్యావరణాన్ని రక్షించాల్సిన బాధ్యత అందరి మీద ఉందని అయన పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో న్యూ లక్ష్య స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు గరిడేపల్లి సత్యనారాయణ, 8 వ డివిజన్ కాంగ్రెస్ మహిళా ప్రెసిడెంట్ కొత్తపల్లి పుష్ప..శ్రీదేవి, మైబు, సైదమ్మ, నాగేశ్వరావు, అబ్రహం, నాగరాజు, పాషా, గుట్ట మీద నాగేశ్వరావు,ఇంకా స్థానికులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు..

## అసత్య ఆరోపణలు మానుకోవాలి

**ఖమ్మం టౌన్,జులై16(జనంసాక్షి)**

ఆటో యూనియన్ లో పదవులు పేరు చెప్పుకొని మంత్రుల పేరు చెప్పుకొని ఆటో డ్రైవర్ల దగ్గర అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్నాం అనే అసత్య ఆరోపణలు %×చీఖజ% జిల్లా అధ్యక్షులు కొత్తా సీతారాములు మానుకోవాలని తెలంగాణ స్టేట్ ఆటో డ్రైవర్స్ %డ% వర్కర్స్ యూనియన్ %×చీఖజ% జిల్లా అధ్యక్షులు సిహెచ్.విప్లవ కుమార్ నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్ కోరారు స్థానిక రాపర్తి నగర్ నందు గల గ్రౌండ్ లో జరిగిన ఆటో డ్రైవర్ల సమావేశంలో మాట్లాడారు.. ఇటువంటి సత్యదూరమైన ఆరోపణలు చేయడం ద్వారా మమ్మల్ని ఆటో కార్మికుల నుండి దూరం చేయ లేరని ఖమ్మం నగరంలో ఉన్న అడ్డాలలో మేము ఎక్కడ వ్యక్తిగత అక్రమ వసూళ్లకు పాల్పడ్డామో నిరూపించాలని డిమాండ్ చేశారు ప్రతి సంఘానికి సభ్యత్వం అనేది ప్రామాణికం అని అందులో భాగంగానే సభ్యత నమోదు చేసామని తెలిపారు. నిత్యం ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతున్న మాపై బురదజల్లే కార్యక్రమం మానుకోవాలని అన్నారు.. సభ్యత్వంలో 50INTUC జిల్లా అధ్యక్షులు కొత్తా సీతారాములు కు ఇవ్వడం లేదనే అక్కసుతో ఇలాంటి ఆరోపణలు చేసున్నారని ఇటువంటి ఆరోపణలు కార్మిక వర్గం నమ్మదని ఈ వాళ్లే BRS నాయకులకు అమ్ముడ ుపోయి గతంలో ఆటో కార్మికులను ఇబ్బందులకు గురి చేసిన వారిని డ్రైవర్ల అభిప్రాయాలు కానీ ఆటో యూనియన్ కమిటీ అభిప్రాయం కానీ తీసుకోకుండా INTUC లోకి తీసుకురావాలని ప్రయత్నించారని దానిని వ్యతిరేఖించినందుకే మాపై కక్ష్య కట్టారని తెలిపారు గత నాలుగు నెలలు గా ఆటో యూనియన్ లో జరుగుతున్న పరిణామాలపై అనేక సార్లు జిల్లా కమిటీ దృష్టికి తీసుకుపోగా కనీసం వాటిపై విచారణ చేపట్టకుండా జిల్లా ఆటో యూనియన్ కమిటిని రద్దు పరిచారని అన్నారు.. ఇలాంటి ఏకపక్ష నిర్ణయాలు చేయడం మూలంగానే మేము రాష్ట్ర కమిటీని సంప్రదించామని తెలిపారు.. INTUC జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఉన్న పమ్మి వెంకటేశ్వం రావు సెంట్రల్ గవర్నమెంట్ పోస్టల్ ఉద్యోగం చేసుకుంటూ నిత్యం అడ్డాలలో సభ్యత్వం వసూళ్లు చేయాలని నగర అధ్యక్షకార్యదర్శులకు ఫోన్లు చేస్తూ ఇబ్బందులకు గురి చేశాడని సభ్యత్వం రుసుము ఇవ్వలేదు అని సమాధానం చెప్పక అడ్డాలలో ఆటో డ్రైవర్లు ప్రతి నెల ఉంచుకునే పొదుపు నుండి తీసి ఇవ్వాలని అడ్డా ప్రెసిడెంట్స్ ని ఒత్తిడి చేయండి అని చెప్పడంతో మాపై ఇలాంటి ఆరోపణలు చేసారని ఇప్పటికైనా ఆటో యూనియన్ కమిటిని జిల్లా INTUC గుర్తిస్తే ప్రతి లెక్క చెప్పడానికి మేము సిద్దంగా ఉన్నామని అన్నారు...ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు సైదులు, నగర ప్రధాన కార్యదర్శి ఎ.ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాలకృష్ణ, ఉపాధ్యక్షులు గయజ్ పాష,జానీ, సహాయ కార్యదర్శి నరసింహారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ మ వెంకట్ నాయుడు, భూక్యా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరంతర విద్యుత్ అంతరాయం పై పిర్యాదు

**పెనుబల్లి, జులై 16 (జనంసాక్షి)**

పెనుబల్లి మండలం లో నిరంతర విద్యుత్ అంతరాయం పై పెనుబల్లిగ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు పొట్లపల్లి వెంకటేశరావుసోమవారం విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో వివరించడం జరిగింది, విద్యుత్ నిరంతరం అంతరాయం, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యుత్ శాఖలోని ఇతర సమస్యలపై విద్యుత్ శాఖ ఖమ్మం జిల్లా సూపరింటెండెంట్ (ఎస్. ఈ ) సురేందర్ ని ఖమ్మం విద్యుత్ శాఖ కార్యాలయం లో కలుసుకుని సమస్యలు వెంటనే పరిష్కరించాలని పోట్లపల్లి వెంజటేశ్వరరావు కోరడం జరిగింది.

## విద్యార్థులకు నోట్ పుస్తకాల వితరణ

**పెనుబల్లి, జులై 15(జనంసాక్షి)**

లయన్స్ క్లబ్ ఆఫ్ సప్తపది వి ఎం బంజర్ ఆధ్వర్యంలో సోమవారంపెనుబల్లి మండలంలోని నాయకులగూడెం, లంకాసాగర్ ,సూరయ్యబంజర్,కోంద్రుపాడు, పాత కారాయి గూడెం గ్రామాల్లో ఉన్న 10 యుపియస్, ప్రైమరీ పాఠశాలల్లో విద్యార్థులకు నోట్ పుస్తకాలు వితరణ గా అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఛైర్పర్సన్ లయన్ యస్ కె అబ్దుల్ సలాం, ప్రెసిడెంట్ లయన్ శ్రీధరాల సుబ్బారావు, పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ నాళ్ళ జయరాం, క్లబ్ బాధ్యులు లయన్ నేరేటి బాబురావు,పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులు బదిలీలు

**కల్లూరు: జులై16(జనం సాక్షి):**

.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేప ట్టిన పంచాయతీ కార్యదర్శుల బదిలీలలో భాగంగా కల్లూరు మండలం నుండి 13 మంది పంచాయతీ కార్యదర్శులు వివిధ మండలాలకు బదిలీలయ్యారు. కల్లూరు మండలం పరిధిలోని చంద్రుపట్ల, చిన్న కోరుకొండి, గోకవ రం, కొర్లగూడెం, లింగాల, ముచ్చారం, నారాయణపురం, పేరువంచ, పోచారం, తాళ్లూరు, వెంకటాపురం, యజ్ఞ నారాయణపురం, ఎర్రబో యినపల్లి, గ్రామ పంచాయతీలకు చెందిన కార్యదర్శులు బదిలీ అయ్యారు. అదేవిధంగాకల్లూరు మేజర్ పంచాయతీ ఈవో తల్లాడకు బదిలీ కాగా వీరి స్థానంలో ఎర్రుపాలెం మండలం ఎర్రు పాలెం గ్రామపంచాయతీ నుండి ఎన్ నాగేశ్వరరావు కల్లూరు పంచాయతీ ఈవోగా బదిలీపై రానున్నారు, చంద్రుపట్లకు. పెనుబల్లి మండలం తుమ్మలపల్లి నుండి జే. లక్ష్మణరావు, చిన్న కోరుకొండికి ఎర్రుపాలెం మండలం లక్ష్మీపురం గ్రామపంచాయతీ నుండి గొల్లపూడి మహేష్, గోకారం పంచాయతీ.కొనిజర్ల మండలం నుండి.సాలె బంజర గ్రామపంచాయతీకి చెందిన సిహెచ్. నాగేశ్వరరావు, కొర్లగూడెం కార్యదర్శిగా పెనుబల్లి మండలం కుప్పెనకుంట్ల గ్రామపంచాయతీ నుండి కెరాంప్రసాద్, లింగాల గ్రామానికి తల్లాడ మండలం వెంగన్నపేట గ్రామపంచాయతీ నుండి చంద్రశేఖర్, ముచ్చారం నకు తల్లాడ మండలం రామానుజారంగ్రామపంచాయతీ కటికి శ్రీనివాసరావు, నారాయణపురం కు పెనుబల్లిమండలం గ్రామపంచాయతీకి చెందిన వి. నరసింహారావు, పేరువంచ పంచాయితీ కి తల్లాడ మండలం మంగాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి కందాల రాజు, పోచారంకు తల్లాడ మండలం గ్రామపంచాయతీ అమర్లపుడి సుధారాణి,తాళ్లూరు వెంకటాపురంకు తల్లాడ మండలం నూతనకల్ గ్రామ పంచాయతీ నుండి షేక్ ఆజాజ్, యజ్ఞ నారాయణపురం కుతల్లాడ మండలం రేజర్ల గ్రామపంచాయతీ కి చెందిన యాదగిరి శ్రీను, ఎర్ర బోయినపల్లికి తల్లాడమండలం కేశవాపురం గ్రామపంచాయతీ నుండి షేక్ సైదులు తది తరులు పంచాయతీ కార్యదర్శులుగా బాధ్యతలు చేపట్టనున్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించడం కార్మిక వర్గ విజయమే...

### రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి



**ఖమ్మం ఆర్సి,జులై16(జనంసాక్షి)**

మన తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో పెండింగ్ జీతాల కోసం,సమస్యల పరిష్కారం కోసం గత అనేక నెలలుగా గ్రామా మండల జిల్లా స్థాయిలలో అనేక సార్లు వివిధ రూపాలలో అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించడం జరిగిందని ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. నేడు ఖమ్మంలోని రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన గ్రామపంచాయతీ కార్మికుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూడిపిఓ జిల్లా కలెక్టర్లు నిధులు లేవు మేమేం చేయలేమని చేతులెత్తేయగా మరో దఫా జూలై 5వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ర్యాలీలు , ధర్నాలు నిర్వహించామన్నారు.ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కు జూలై 9 వ తేదీన వచ్చిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు.చివరికిజిజులై 11న చలో హైదరాబాద్ రాష్ట్ర పంచాయతీ రాజ్ కార్యాలయాన్నికి రాష్ట్ర నలుమూలల నుంచి కదిలి వచ్చిన వందల మంది గ్రామపంచాయతీ కార్మికులతో తో ముట్టడించడం జరిగిందని ప్రభుత్వం దిగిరాక తప్పలేదన్నారు..నెలల తరబడి పెండింగ్ జీతాలు ఉంటే మేము ఏమి తిని బతకాలి , మా అవసరాలు ఎలా తినాలి, మేము ఎట్లా పని చేయాలి, మా కుటుంబ అవసరాలు ఎలా తీరుతాయని, రోజు మూడు పూటలు ఏమి తినాలని , తిండి లేని పరిస్థితి ఈ రాష్ట్ర గవర్నమెంటు కల్పించిందని ఆవేదన అక్రోషం వెళ్లే గాక్కారు. రాష్ట్ర నాయకులు, కార్మికులు రాష్ట్ర పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ వెస్లీ సార్ కు డిమాండ్లతో కూడిన వినతిపత్రంఅందించాం అని రవి తెలిపారు. మా పెండింగ్ వేతనాలపై స్పష్టమైన ఇతర డిమాండ్స్ పై స్పష్టమైన హామీ రాకపోతే ఇక్కడనే బయట ఇస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ వెస్లీ సార్ కి హెచ్చరిక చేయడం తోమనం పెట్టిన 12 డిమాండ్లపై డిప్యూటీ కమిషనర్ వెస్లీ సార్ స్పష్టమైన హామీ ఇస్తూ అందులో ప్రధానమైనది పెండింగ్ జీతాలు 10 రోజుల్లో చెల్లిస్తామని హామీ లో భాగంగా నిన్న నిధులు విడుదల చేశారాన్నారు.. ఆ హామీ మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ జులై 12వ తేదీ నాడు రాష్ట్రంలో రాష్ట్రవ్యాప్తంగా అనేక నెలలుగా జీతాలు రాని 29676 మంది పంచాయతీ వర్కర్లకు 150 కోట్ల 57 లక్షలు రూపాయలు గ్రాంట్ రిలీజ్ చేశారని .జిల్లా పంచాయతీరాజ్ అధికారులు, జిల్లా కలెక్టర్ వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించడం కోసం చర్యలు తీసుకోవాలని ఈ నిధులను వేరే అవసరాలకు మళ్ళించకుండగా జీతాల కోసమే కేటాయించాలని రవి డిమాండ్ చేసారు. కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని ప్రతి ఆదివారం సెలవు అమలు చేయాలని ఎనిమిది గంటల పని జీవోను అమలు చేయాలని 51 జీవన సవరించి సర్వదారులకు బిల్ కలెక్టర్కు స్పెషల్ స్టేటస్ ఇవ్వాలని ప్రతి కార్మికుడికి ఎస్ఐ సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్స్ పరిష్కారం కోసం ఇదే స్ఫూర్తితో రాష్ట్రంలో ఉన్న గ్రామపంచాయతీ కార్మికులు రావాలన్నారు.తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) పిలుపు అందుకొని అనేక పోరాటాల్లో పాల్గొన్న కార్మిక సోదరి సోదరులకు విప్లవ జైజైలు తెలియజేస్తున్నాంమని రవి తెలిపారు.ఈ విజయం గ్రామపంచాయతీ కార్మికులందరిది అని అన్నారు...ఇదే స్ఫూర్తితో భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారుఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పగడికత్తుల రామదాసు, రాష్ట్ర నాయకులు అమర్లపూడి అప్పారావు మీగడ సైదులు, కత్తుల బిక్షం, కోలికపొంగు వీరబాబు షేక్ రహిమతుల్లా తదితరులు పాల్గొన్నారు...



## ఆదాయ పన్ను ఎగవేతదారులపై

# చర్యలుంటాయి

### ఆదాయపన్ను అధికారి ఉమామహేశ్వర్

**ఖమ్మం బ్యూరో, జూలై16:((జనంసాక్షి)**
ఆదాయ పన్ను ఎగవేతదారులపై చర్యలుంటాయని ఖమ్మం ఆదాయపన్ను అధికారి ఉమామహేశ్వర్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డీడీవో లకు ఆదాయపన్ను రిటర్న్స్ దాఖలుపై ఆదాయపన్ను అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదాయపన్ను అధికారి మాట్లాడుతూ, ప్రభుత్వానికి ఆదాయపన్ను ముఖ్య ఆదాయ వనరులని, ఆదాయపన్ను క్రింద వసూలయ్యే ప్రతి పైసా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల కొరకు ఖర్చువుతుందన్నారు. త్రైమాసిక టీడీఎస్ దాఖలు తప్పనిసరి అని ఆయన అన్నారు. వేతన ఆదాయం కొరకు ఫారం 24క్యూ, వేతనేతర ఆదాయం కొరకు ఫారం 26క్యూ లో టీడీఎస్ లు సమర్పించాలన్నారు. డీడీవోలు క్రిడెన్షియల్ ను రహస్యంగా ఉంచాలని, ఎవ్వరికీ షేర్ చేయవద్దని ఆయన తెలిపారు. బోగస్ పత్రాలతో ఆదాయపన్ను ఎగవేతదారులపై ప్రాసిక్యూషన్ తో పాటు, పెనాల్టీ అధిక మొత్తంలో ఉంటుందని, కఠిన చర్యలు ఉంటాయని ఆయన అన్నారు. ఆదాయపన్ను రిటర్న్స్ ఫారం 16 ను జూన్ 15 లోగా అందజేయాలన్నారు. కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా డీడీవోలకు ఆదాయపన్ను కు సంబంధించి రిటర్న్స్, త్రైమాసిక, వార్షిక రిటర్న్స్ ఎప్పుడు సమర్పించాలి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆదాయ పన్ను అధికారి చైతన్య, వివిధ శాఖల డీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు స్మశాన వాటికకు స్థలం కేటాయించండి

**కల్లూరు జూలై 16(జనం సాక్షి)**
గత 50 సంవత్సరాలుగా హరిజనవాడకు చెందిన వారు స్మశాన వాటిక లేక మరణానంతరం దహన సంస్కారాలు నిర్వహించేందుకు ఇబ్బంది పడుతున్నారని స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని కోరుతూ మండల పరిధిలోని కప్పల బంధం దళిత కాలనీకి చెందిన ప్రజలు మంగళవారం తాసిల్దార్ పులి సాంబశివుడికి వినతిపత్రం అందజేశారు. ఎస్సీ కాలనీ ప్రజలు ఎవరైనా మృతి చెందితే ఎవరి పొలంలో వారిని దహన సంవత్సరాల చేస్తున్నారు. పొలం లేని వాళ్ళు ఇబ్బందులు పడుతున్నారనిపేర్కొన్నారు, గత ప్రభుత్వం ఎన్నెస్పీ రెగ్యులేటర్ వద్ద రెండు ఎకరాలు ఇరవై కుంటల భూమి హరితహారం కోసం కేటాయించారు. ప్రస్తుతం భూమి ఖాళీగా ఉందని స్మశాన వాటిక ఏర్పాటుకు ఆ స్థలాన్నికేటాయించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్ సి ఓ మేకతోటి పుల్లయ్య, బీరవెల్లి మాధవ్,, కే రవికుమార్,వై వెంకటేశ్వర్లు, కె నాగయ్య, కే వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



# తప్పుడు ఆరోపణలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### వినోభా నవోదయ కాలనీవాసులు ఆవేదన



**ఖమ్మం అర్బన్ ,జులై16(జనంసాక్షి)**
ఖమ్మం జిల్లా అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామం వినోబా (నవోదయ కాలనీలో గత ఏడేళ్లుగా భూదాన బోర్డు ఇచ్చిన 100గజాల స్థలంలో ప్రొసీడింగ్స్ ఆధారంగా ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న పేద కుటుంబాలవారు న్యాయమైన పోరాటం చేసుకుంటున్న క్రమంలో హైకోర్టు ఉత్తర్వులు ప్రకారం మంచినీరు, కరెంట్ మొదలగు సౌకర్యాలు కల్పించమని, వాటి ఆధారంగా స్థానిక కలెక్టర్ , రెవెన్యూ , మున్సిపాలిటీ , విద్యుత్ అధికారులను అనేక దఫాలుగా కలిసిన సహాయం అందకపోగా వందలాది కుటుంబాల ప్రజలు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతూ ఒక్కొక్క కుటుంబం నుండి కొంత కొంత డబ్బులు ఆర్థికసాయం కూడబెట్టుకొని కాలనీలోని పరిస్థితులను చక్కదిద్దుకొంటూ జీవన మరణ పోరాటం చేస్తున్న కాలనీవాసులకు అండగా ఉండాల్సిన సామాజిక బాధ్యత లేని ఒక అనధికార ఛానెల్ %దీపీుప్రా ×చీణ×ూ% ( యూట్యూబ్ ఛానెల్ ) పేరుతో సమాచార హక్కు చట్ట ప్రచార వేదిక ప్రచారకర్తగా వ్యవహరిస్తున్న కోయిన్ని వెంకన్న అనే వ్యక్తి ది:13-07-2024న వీడియోలో చేసిన వ్యాఖ్యలు నిరాధారమైనవని , ఒక రియల్ ఎస్టేట్ వాళ్ళ అండతో, వినోభా నవోదయ కాలనీ లో గౌరవంగా బ్రతుకుతున్న ప్రజలపై కుట్రపూరితంగా కావాలనే నిరాధారమైన వ్యాఖ్యలు చేస్తున్నాడు అని ఆరోపించారు. వారి గౌరవమైన జీవనాన్ని అక్రమదారులు అని వెలకట్టి పేదల పరువును భంగం వాటిల్లేలా చేస్తున్నాడు. నిజమైన ఆధారాలు కావాలంటే ఏడెండ్లుగా చీకటిలో పిల్లపాపలతో మగ్గుతూ బ్రతుకుతున్న మమ్మల్ని అడిగితే చెప్పేవాళ్ళం. కానీ ఎవరో చెప్పిన శత్రువుల మాటలు నమ్మి సామాన్య పేద కుటుంబాలపై ఈలాంటి సంఘటన చర్యలకు పాల్పడినాడు ఇదా ఒక భారతీయుడి వ్యక్తిత్వం. ఇదే ఛానెల్ వ్యక్తి గత 2 సంవత్సరాల క్రితం కాలనీ వచ్చి మీరు మంచి న్యాయమైన పోరాటం చేస్తున్నారు మీకు మా మద్దతు ఉంటుంది అని మాట్లాడిన వ్యక్తి ఈ రోజు కక్ష పూరితంగా పోలీసులతో, రెవెన్యూ వారికి కూడా లంచమిచ్చి పేదలను వేల రూపాయలు కొల్లగొడు తున్నారని ఆరోపణ చేశారు . ఒక ఛానెల్ నడిపే వ్యక్తి ఎటువంటి ఆధారాలు , అవగాహన లేకుండా విచక్షణ కోల్పోయి మాట్లాడారు . అలాగే సి.సి.ఎల్.ఏ భూదాన బోర్డు హైదరాబాద్ వారిని కూడా డబ్బులు ఆశ చూపారని ఇష్టం వచ్చినట్లు పిచ్చికూతలు కూసిన కోయిన్నీ వెంకన్న %ం/శీ% గోపయ్య ( ఫోన్ నెం: 8985847634 ) పై చట్టరీత్య చర్యలు తీసుకోని క్రిమినల్ చీటింగ్ కేసు నమోదు చేసి , వినోభా నవోదయ కాలనీ ప్రజలకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని కోరుతూ కాలనీ వాసులు ఇచ్చిన ఫిర్యాదపై ఎటువంటి చర్యలు తీసుకోని ఈ పోలీసు యంత్రాంగం సామరస్యంగా కోయిన్ని వెంకన్నతో మాట్లాడి ఆయన ఏ ఆధారాలతో ఆ తప్పుడు ఆరోపణలు చేశాడో మాట్లాడి మాకున్న ఆధారాలతో ఆయన చెప్పినవి అన్నీ అబద్ధాలు అని వాటిని ప్రచారం చేయవద్దు అని మాట్లాడటానికి ది:14/07/2024న వెంకన్న ఛానల్ ఆఫీస్ కి వెళ్ళిన కాలనీ వాసులు, సంఘ కార్యకర్తలపై స్థానికంగా ఉన్న రాజకీయ నాయకుల, రియల్ ఎస్టేట్ వ్యాపారుల అండతో పోలీసులను ప్రయోగించి నిర్బంధాన్ని ప్రయోగించి కాలనీ వాసులను రాత్రి సమయంలో తెల్లవారు జామున వారి ఇంటిలో దౌర్జన్యంగా ప్రవేశించి అక్రమంగా అరెస్టు చేశారు. వందలాది మంది కాలనీ వాసులు ఇచ్చిన ఫిర్యాదును పట్టించుకోని ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం ఈ రాష్ట్రంలో ప్రజా పాలన ఉన్నదా . ప్రజలకు న్యాయం దొరుకుతుందా అనే విధంగా సామాన్య ప్రజలపై వారి ప్రజా వ్యతరేక పాలనను కొనసాగిస్తూ రాజకీయ నాయకుల రియల్ ఎస్టేట్ వ్యాపారుల కొమ్ముకాస్తూ పేదలను అనేక ఇబ్బందులు పెడుతున్నారు . దీనిని బట్టి ఇది పేదల ప్రభుత్వం కాదు అని తెలుస్తున్నది . దయచేసి దీనిని గమనించి వినోబా నవోదయ కాలనీ గ్రామ పేదలకు ఉన్న కోర్టు ఆర్డర్ లు, వారికున్న ఆధా రాల ప్రకారం మంచినీరు, కరెంటు, రోడ్లు మొదలగు సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ ని కోరుతూ అసత్యా లను ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వినోబా నవోదయ కాలనీ వాసులు స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ పడిగ యర్రయ్య, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కల్తీ రామ చంద్రయ్య, జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ కుంజ కృష్ణ య్య, షేక్అక్తర్, పద్మ ,నాగమణి ,బాసు, సత్య నారా యణ, వెంకటనరసమ్మ తదితరులు పాల్గొన్నారు .

# కష్ట పడితే పదవులు వాటంతటట అవే వస్తాయి

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ రాయలకు ఘనంగా సన్మానం



**ఖమ్మం టౌన్,జులై16(జనంసాక్షి)**
కష్ట పడితే పదవులు వాటంతటట అవే వస్తాయని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు పదవీ బాధ్యతలు స్వీకరించి తొలిసారి జిల్లాకు విచ్చేసిన సందర్భంగా మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో డిసిసి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న డిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ...పార్టీ కోసం కష్ట పడే వారిని అధిష్టానం ఎప్పుడు గుర్తు పెట్టుకుంటుందని తెలిపారు.పాలేరునియోజకవర్గంలో రాయల నాగేశ్వర్ రావు పార్టీ ని చెక్కు చెదరకుండా కాపాడుకుంటూ వచ్చారని, కార్యకర్తలకు అండగా ఉంటూ నిత్యం ప్రజా సమస్యలపై తనదైన రీతిలో అప్పటి పాలక పక్షంపై పోరాటం చేశారని గుర్తు చేశారు. ఎన్నో అవమానాలు ఎదుర్కొంటూ పార్టీ కట్టుబాటులను గౌరవిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేశారని తెలియజేశారు. రాయల భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ...కష్ట పడే మనస్తత్వం ఉన్న వ్యక్తి రాయల నాగేశ్వర్ రావు అని అలాంటి వ్యక్తిని గుర్తించి కాంగ్రెస్ అధిష్టానం ప్రభుత్వంలో పదవి ఇవ్వడం శు భపరిణామం అని అన్నారు. మున్ముందు మరెన్నో పదవులు అలంకరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి పదవీ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ కి కృతజ్ఞతలు తెలియజేశారు. అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ నిర్ణయాలను ఏకీభవిస్తూ, తనకు అప్పగించిన పదవిలో నిబద్ధతతో నడుచుకుంటూ అందరి మన్నలను పొందుతానని తెలిపారు.జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజి MLC పోట్ల నాగేశ్వరరావు, నగర కాంగ్రెస్ అద్యక్షులు MDజావేద్,నాగండ్ల దీపక్ చౌదరి,పి సి సి సభ్యులు వడ్డే నారాయణ, పుచ్చకాయల వీరభద్రం, జిల్లా మహిళా,INTUC, కిసాన్, సేవాదళ్,SC,మైనారిటీ సెల్ అద్యక్షులు దొబ్బల సౌజన్య, కొత్తా సీతారాములు, మొక్కా శేఖర్ గౌడ్, SD గౌస్,బొడ్డు బొందయ్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, రాష్ట్ర కిసాన్,OBC సెల్ ఉపాద్యక్షులు దాసరి దానియేలు, వడ్డేబోయిన నరసింహరావు, కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్, నగర OBC సెల్ అద్యక్షులు బాణాల లక్ష్మణ్, మందపల్లి నాగమణి, ఉన్నం రాజశేఖర్ వివిధ మండలాల అద్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




## తక్షణమే కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయాలి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
తక్షణమే కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయాలని సిపిఐ సూర్యాపేట పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని ధర్మబిక్షం భవన్ లో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.రాష్ట్రంలో రేషన్ కార్డుల సమస్య చాలా పెద్ద సమస్యగా మారిందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ల నుండి రేషన్ కార్డులు జారీ చేయకపోవడం వల్ల లక్షలాది మంది ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు ఇస్తుందన్న ఆశతో ఎదురుచూస్తున్నారని, అయినా అర్హులకు నిరాశ మిగిలిందన్నారు. కొత్త రేషన్ కార్డులు మంజూరులో ప్రక్షాళన చేసి అర్హులకు అందేలా చూడాలని కోరారు.రేషన్ కార్డు జారీ చేయకుంటే దశలవారీగా ఉద్యమాలు చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో పట్టణ కార్యవర్గ సభ్యులు నిమ్మల ప్రభాకర్,కౌన్సిల్ సభ్యులు పెంద్ర కృష్ణ, కిట్టు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ప్రాజెక్టులు వెంటనే పూర్తి చేయాలి

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి

కొండమల్లేపల్లి జూలై 17 జనం సాక్షి :
ప్రజా సమస్యల పరిష్కారం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ నిరంతరం పోరాటాల నిర్వహిస్తుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు మంగళవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని చెన్నంనేనిపల్లి, చింతకుంట్ల గ్రామాలలో సిపిఐ శాఖ సమావేశాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుంచి నేటి తెలంగాణ సాధన వరకు జరిగిన వీరోచిత పోరాటాల్లో ఎర్రజెండా సిపిఐ పార్టీ అగ్రభాగంలో నిలిచిందని పేర్కొన్నారు ప్రజా సమస్యలే ఎజెండాగా ఏ పార్టీ అధికారంలో ఉన్న ప్రజలకు అండగా నిలిచి పోరాడుతుంది ఎర్ర జెండానే అని పేర్కొన్నారు గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులపై ప్రకటనతో కాలయాపన చేయకుండా తక్షణమే కార్యచరణ చేపట్టాలని ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తి చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు అనంతరం సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ఇండ్లు లేని పేదలందరికీ వెంటనే ఇల్లు నిర్మించాలని, కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు చెన్నమనేనిపల్లి గ్రామంలో సిపిఐ పార్టీ జెండాను గ్రామ శాఖ కార్యదర్శి కత్తుల భిక్షమయ్య ఎగరవేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహయ కార్యదర్శి పీ శేఖరాచారి, కళ్ళు చరణ్ రెడ్డి, శ్రీనివాస్, ధర్మయ్య, నాగయ్య, ఆర్. లచ్చిరాం, టేకులపల్లి వెంకటయ్య, మధు, కాశయ్య, లక్షమయ్య, ఇద్దయ్య, మీనమ్మ, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.






## రోడ్డు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి..

### రెవెన్యూ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన కొత్తగూడెం గ్రామస్తులు..

అనంతగిరి,జనంసాక్షి:
రైతుల పొలాలకు వెళ్లే రోడ్డును అక్రమంగా ఆక్రమించి,ఫెన్సింగ్ వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అనంతగిరి మండలం,కొత్తగూడెం గ్రామానికి చెందిన పలువురు గ్రామస్తులు తమ సంతకలతో కూడిన వినతి పత్రమును మంగళవారం రెవెన్యూ కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ..కొత్తగూడెం గ్రామం నుండి కట్టుక సారం, స్మశాన వాటిక,పల్లె ప్రకృతి వనం డంపింగ్ యార్డ్,రైతుల పొలాలకు వెళ్లే రోడ్డు గత పూర్వీకుల నుండి ఉన్నదని అట్టి రోడ్డును గ్రామానికి చెందిన చేకూరి ప్రసాద్,చేకూరి కోటయ్య ఇద్దరు కలిసి రోడ్డున అక్రమంగా కలుపుకొని సిమెంట్ మోగరాలను పాతి ఫెన్సింగ్ వేశారని,అట్టి రోడ్డు పెన్షన్లు తొలగించి ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.




## అనురాగ్ ఇంజనేరింగ్ కళాశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే..

అనంతగిరి,జనంసాక్షి:
కోదాడలోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో 21వ గ్రాడ్యుయేషన్ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు.కళాశాలలోని ఇంజనీరింగ్ విద్యార్థిని,విద్యార్థులకు కోర్సులకు సంబంధించి పట్టా ప్రదానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరాబాదుకు చెందిన గోల్డ్ మెన్ సాచ్ కంపెనీ వైస్ చైర్మన్ పి.హర్ష పాల్గొని మాట్లాడుతూ....ప్రతి ఒక్కరూ తమ లక్ష్యసాధనకు సమయపాలన పాటించాలన్నారు.సృజనాత్మక ఆలోచనలను శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన్ని అలవర్చుకొని మంచి పేరు ప్రతిష్టలు సాధించాలన్నారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.సురేష్ కుమార్ మాట్లాడుతూ...కళాశాలలో ఉన్న అన్ని వనరులను ఉపయోగించుకుని ప్రతి విద్యార్థి మంచి ఫలితాలు పొందాలన్నారు.ప్రతి సంవత్సరం ఇచ్చే కీర్తిశేషులు పల్లా రాఘవరెడ్డి మెమోరియల్ స్వర్ణ పథకం,నగదు బహుమతిని ఈసారి కంప్యూటర్ విభాగానికి చెందిన విద్యార్థిని కుమారి జమ్ముల రిషితకు లభించిందన్నారు.ప్రతిబ్రాంచ్ కి చెందిన ప్రథమ,ద్వితీయ స్థానాలను పొందిన వారికి విద్యార్థిని,విద్యార్థులకు నగదు బహుమతులను సర్టిఫికెట్లను ప్రదానం చేశామని సర్టిఫికెట్లను అందించామన్నారు.కళాశాల వైస్ చైర్మన్ జైపాల్ రెడ్డి సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.వి శివప్రసాద్ స్వర్ణ ప్రతాక విజేత ఇతర విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.కళాశాల పరిశీల విభాగాధిపతి సి.ఓ.ఈ డాక్టర్ నాగ పవన్ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు,బోధన,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.




## మృతికి కారణమైన వారిని సస్పెండ్ చేయాలి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
పెన్ పహాడ్ మండలం దోసపహాడ్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాల విద్యార్థిని కొంపల్లి సరస్వతి గత మూడు రోజులుగా జ్వరం వస్తున్నప్పటికీ పట్టించుకోని టీచర్లను సస్పెండ్ చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ వీరబోయిన లింగయ్య యాదవ్ డిమాండ్ చేశారు.మృతి చెందిన విద్యార్థిని సరస్వతి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని అన్నారు.రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లో అధికారుల పర్యవేక్షణ లోపం వలన ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని, తక్షణమే రాష్ట్రంలో ఉన్నటువంటి గురుకుల పాఠశాలల ప్రక్షాళన చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



చిట్యాల జూలై 16(జనం సాక్షి):
చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు హెచ్ఎం సుధాకర్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన హెచ్ఎం ఉదయ,ఉపాధ్యాయులు హేమలత జేబునిస బేగం,శ్రీనివాసులు లని నూతన ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు.అనంతరం హెచ్.ఎం,ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించడంలో కృషి చేసారని వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆరూరి లాలమ్మ స్వామి,అమ్మ ఆదర్శ పాఠశాలకి కమిటీ చైర్మన్ కోరగోని ఎల్లమ్మ,ఉపాధ్యాయులు విజయసారథి,సత్యపాల్,అరుణ,రజిత,మహేశ్వరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికురాలు మృతికి కాంగ్రెస్ నాయకులు సంతాపం

హుజూర్ నగర్, జూలై 16 (జనంసాక్షి):
మండలంలోని బూరుగడ్డ గ్రామంలో మాతంగి రాధ మధ్యాహ్న భోజన కార్మికురాలు చనిపోగా, మంగళవారం రాష్ట్ర ఐఎన్టియుసి ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ ఆమె మృతదేహానికి నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాధమ్మ ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు యరగాని బిక్షం, గడ్డం నాగయ్య యాదవ్, యరగాని గురువయ్య, చింతకాయల రాము , చిమట సైదులు యాదవ్ పాల్గొని నివాళులర్పించారు.



# కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల భవనం ప్రారంభించిన కుందూరు రఘువీర్ రెడ్డి

## పూలతో ఘన స్వాగతం పలికిన పాఠశాల విద్యార్థులు





దేవరకొండ జూలై 17 జనం సాక్షి :
దేవరకొండ నియోజకవర్గంలోని నేరేడుగొమ్ము మండల కేంద్రంలో నూతనంగా 3 కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి , దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ 15 రోజుల్లో పాఠశాల విద్యార్థులకు మంచినీటి సౌకర్యం కల్పిస్తాని హామీ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో దేవరకొండ నియోజకవర్గం నుండి భారీ మెజార్టీ ఇచ్చి నన్ను గెలిపించరని, స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్ తో కలిసి దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే మా లక్ష్యం అని అన్నారు. ఎంపీ ఎన్నికల్లో దేవరకొండ ప్రజలు తమ విలువైన ఓటును కాంగ్రెస్ పార్టీకి వేసి అత్యధిక మెజార్టీ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. దేవరకొండ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆశీస్సులతో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్తో కలిసి దేవరకొండ అభివృద్ధి లక్ష్యంగా నిత్యం మీకు అన్నివేళల్లో అందుబాటులో ఉంటా అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో ఒక ప్రతిష్ఠాత్మకమైన ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం సబండవర్గాల ప్రజలు అందరూ ఏకమై ఉద్యమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్రం రావడానికి కారకులయ్యారని అన్నారు.గత పాలకులు10 ఏండ్లు పాలించిన దేవరకొండ ప్రాంతం పది సంవత్సరాలు వెనుకబడిపోయింది కానీ ఏ మాత్రం అభివృద్ధి జరగలేదని వాపోయారు. మీరు కోరుకున్నటువంటి ప్రజా తెలంగాణలో దేవరకొండ నియోజకవర్గం ఈ నల్లమల్ల ప్రాంతం విద్యా వైద్యం ఉపాధి ఇరిగేషన్ రంగాల్లో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి నేను కృషి చేస్తానని హామీ ఇచ్చారు.మీ అందరి సహకారంతో నేను నేడు ఎమ్మెల్యే అయ్యానని,నియోజకవర్గంలో స్థానిక ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృతనిశ్చయంతో ఉన్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సౌమ్య నాయక్,ఎస్ ఓ ,నియోజక వర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# యువకుడు అదృశ్యం..



నిడమనూరు జూలై 17 జనంసాక్షి : నిడమనూరు మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని మర్లగడ్డ తండకి చెందిన సభావత్ నరేందర్ వయస్సు (28) అదృశ్యమైనాడు. ఆయన పెదనాన్న సపవతు మంగ్ల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ గోపాల్ రావు తెలిపారు. వివరాలు...సపవత్ నరేందర్ కు మూడు నెలల క్రితం త్రిపురారం మండలం డొంక తండ గ్రామానికి చెందిన ధనావత్ నందిని తో వివాహం జరిగింది. వీరు రెండు నెలలుగా హైదరాబాదులో ఉంటున్నారు .భార్యాభర్తల మధ్య చిన్నపాటి ఘర్షణ రావడం తో వారు ఇరువురు నెల రోజుల కింద తన సొంత గ్రామమైన మర్లగడ్డ తండలోని తమ సొంత ఇంటి వచ్చి ఇక్కడే ఉంటున్నాడు. అతని తల్లి దండ్రులు చిన్నప్పుడే మరణించిన్నారు. శనివారం ఉదయం 10 గంటల సమయంలో బయటకు వెళ్ళొస్తానని చెప్పి తన యాక్టివా స్కూటీ మీద వెళ్లి తిరిగి రాలేదు. ఆచూకీ కోసం పయత్నిచిన తెలియక పోవడం తో పెదనాన్న సభావాత్ మంగ్ల ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ గోపాల్ రావు తెలిపారు.ు పాల్గొన్నారు.

### ప్రతి కుటుంబానికి నిబంధనలు లేకుండా

# రుణమాఫీ వర్తింపజేయాలి

## ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యార శ్రీను



నల్లగొండ,జులై 16(జనంసాక్షి) ప్రతి కుటుంబంలో ఉన్న రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యార శ్రీను డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ చేస్తానని ప్రకటించడం హర్షనీయం కానీ కండిషన్లు పెట్టడం సరైనది కాదని ఆరోపించారు. తెల్ల రేషన్ కార్డుతో పాటు పీఎం కిసాన్ యోజన పథకం వచ్చే వరకే రుణమాఫీ చేస్తానని ప్రకటించడం దారుణమన్నారు. ప్రతి ఇంట్లో ఉన్న అర్హులైన రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని కోరారు. రుణమాఫీ కోసం వివిధ రకాల కండిషన్ పెట్టి రైతులను ఆందోళన గురి చేయడం మంచి పద్ధతి కాదన్నారు. అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేసేంతవరకు తమ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. కెసిఆర్ రైతుల కాళ్లు చేతులు నరికిస్తే రేవంత్ రెడ్డి రైతుల మెడకు ఉరి వేసినట్లు అవుతుంది తప్ప త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ లో రైతులకు నిరుద్యోగులకు ఒరిగిందేమి లేదని ఆరోపించారు.

# కొంపల్లి సరస్వతి మృతిపై విచారణ జరిపించాలి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): పెన్ పహాడ్ మండలం దోసపాడు బీసీ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థిని కొంపల్లి సరస్వతి అనుమానస్పద మృతిపై విచారణ జరిపించాలని, కారకులైనా వారిపై చర్యలు తీసుకొవాలని పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్, జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహద్రి, డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ జనరల్ హాస్పటల్ మీడియాతో మాట్లాడుతూ విద్యార్థికి జ్వరం వచ్చిందని ఉదయం ఏడు గంటలకు సమాచారం ఇచ్చారంటూ తల్లిదండ్రుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, జ్వరం వచ్చి రెండు గంటల్లో చనిపోయిందని చెప్పడమంటే అనేక అనుమానాలకు తావిస్తుందని అన్నారు.నిర్లక్ష్యంగా ఉన్న ప్రిన్సిపాల్, జీఎన్ఎంని సస్పెండ్ చేసి, సరస్వతి కుటుంబానికి రూ.50 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని అన్నారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లా అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలన చేయకపోవడం మూలంగానే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని అన్నారు. గురుకుల పాఠశాలలు, కళాశాలలు మరణాలకి కేంద్రాలుగా తయారవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లాలోని విద్యార్థుల వరుస మరణాలపై అధికార యంత్రాంగం శ్రద్ధ చూపించి, మరో సంఘటన జరుగకుండా చూడాలన్నారు.




# కొండమల్లేపల్లిలో విచ్చలవిడిగా జీరో దందా వ్యాపారాలు జీఎస్టీ స్టేట్ టాక్స్ అధికారులు




కొండమల్లేపల్లి జూలై 17 జనం సాక్షి : కొండమల్లేపల్లి మండల కేంద్రంలో మంగళవారం జిఎస్టి స్టేట్ టాక్స్ అధికారులు వివిధ వ్యాపార దుకాణాలలో జీఎస్టీ తనిఖీలు నిర్వహించారు అధికారులు దుకాణాలలో జిఎస్టి తనిఖీలు నిర్వహిస్తుండగా వివిధ రకాల వ్యాపారస్తులు జీరో దందా భయంతో షాపులు మూసి వేసుకున్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్రంలో పన్నుల ఎగవేతదారులపై కఠిన చర్యలు తీసుకునేం దుకు వాణిజ్య పన్నుల శాఖ సన్నద్ధమవుతోంది బయట నుంచి దిగుమతి అవుతున్న వస్తువుల్లో ఎక్కువ భాగం జీఎస్టీ అధికారుల అనుమతి లేకుండా దిగుమతి అవుతుంటాయి ఈ నేపథ్యంలో బయట నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై వాణిజ్య పన్నుల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వస్తువుల్లో బిల్లుల్లో చూపించే ధరకు, వాస్తవ ధరకు పొంతనే ఉండటం లేదు. రూ.100 వస్తువును సైతం రూ.10 నుంచి రూ.15 మాత్రమే బిల్లులో చూపించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తుండటంతో, ఆ 10 రూపాయలకు మాత్రమే జీఎస్టీ వస్తుంది.అయితే మరికొందరు అది కూడా కట్టకుండా జీరో వ్యాపారం చేస్తూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు చిన్న పిల్లల దుస్తులు, పాయింట్స్, షర్ట్స్ జీరో దందాలో కొనుగోలు చేసి వినియోగదారుల నుండి జీఎస్టీ వసూలు చేస్తున్నారు కాపర్ ఎలక్ట్రిక్ వైర్, సెల్ఫోన్లు, గిఫ్టెడ్ ఆర్టికల్స్, వన్ గ్రామ్ గోల్డ్ ఆభరణాలపై సైతం జీరో దందాలో కొనుగోలు చేసి వినియోగదారులపై జిఎస్టి దండుకుంటున్నారు బరువును బట్టి పన్ను మొబైల్స్, ఎలక్ట్రానిక్ వస్తువులు, శానిటరీ వస్తువులతో పాటు స్థిరాస్తి వ్యాపారానికి సంబంధించిన వస్తువులు ఎక్కువగా అండర్ వాల్యుయేషన్తో దిగుమతి అవుతుంటాయి బ్రాండెడ్ వస్తువులపై జీఎస్టీ వస్తున్నప్పటికీ ఎక్కువగా అమ్ముడుపోయే చౌక వస్తువులపై మాత్రం ఆశించిన మేరకు ప్రభుత్వానికి టాక్స్ లు రాని పరిస్థితి ఉందని జీఎస్టీ అధికారులు తనిఖీలు నిర్వహిస్తుండగా కొండమల్లేపల్లి పట్టణంలో బట్టల దుకాణాలు, ఐరన్ హార్డ్ వేర్ దుకాణాలు, ఎలక్ట్రానిక్ షాప్స్, సిమెంట్ షాప్స్, ఎరువుల దుకాణాలు, మొబైల్ షాప్స్, సిల్క్ సెంటర్స్, ప్లాస్టిక్ హోల్ సేల్ షాప్స్, మెడికల్ షాప్స్, ఫర్నిచర్ షాప్స్ ఇలా కొన్ని దుకాణ సముదాయాలు జీరో దందాలో నడుపుకుంటూ జీఎస్టీ రూపంలో వినియోగదారుల నుండి అడ్డగోలుగా వసూలు చేస్తూ జీఎస్టీ అధికారుల తనిఖీ సమయంలో షాపులు బందు చేసుకొని వెళ్లిపోయారు దుకాణ వ్యాపారస్తులు బంద్ చేసిన దృశ్యాలను చూసి జీఎస్టీ స్టేట్ టాక్స్ అధికారులు సైతం ఆశ్చర్యపోయారు జీఎస్టీ తనిఖీ సమయాలలో షాపులు బంద్ నిర్వహిస్తున్నారంటే జీరో వ్యాపారం ఏ స్థాయిలో ఉందో అధికారులు అంతర్గతంగా ఊహించు కుంటున్నారు. ఇలా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ప్రభుత్వానికి పన్నులు ఎగవేస్తూ వినియోగదారు నుండి అధికంగా వసూలు చేస్తూ పట్టుబడితే ఆ వ్యాపారం యొక్క లైసెన్స్ రద్దు చేస్తామని త్వరలో కొండమల్లేపల్లి పట్టణంలో మళ్లీ జీఎస్టీ తనిఖీలు నిర్వహిస్తామని జీఎస్టీ స్టేట్ టాక్స్ అధికారులు పేర్కొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన గోదాస్ పృథ్వీరాజ్

రామన్నపేట, జూలై 16 (జనంసాక్షి) తెలంగాణ రాష్ట్ర నూతనంగా ఎన్నికైన ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతమ్ ను మంగళవారం టీపీసీసీ మాజీ కార్యదర్శి గోదాసు పృథ్వీ రాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కు పుష్పగుచ్చమిచ్చి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

